నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# హైదరాబాద్

శనివారం 30 డిసెంబర్ 2023
SATURDAY, DECEMBER 30, 2023 | HYDERABAD | పేజీలు : 8 PAGES

## అందెల రవమిది
# పదములదా..

ప్రవాసంధ్రురాలు శ్రీద వరాలి చదలవాడ కూచిపూడి నృత్య అరంగేట్రం ఘనంగా జరిగింది. ఆమె నృత్య ప్రదర్శన అందరినీ ఆకట్టుకున్నది. శుక్రవారం రాత్రి గచ్చిబౌలి బ్రహ్మకుమారీస్ శాంతిసరోవర్ లోని గ్లోబల్ పీస్ ఆడిటోరియంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.





## మూసీపై హై లెవల్ బ్రిడ్జి

మూసారంబాగ్ మూసీపై హై లెవల్ వంతెన నిర్మించనున్నారు. ఈ నేపథ్యంలో కొనసాగుతున్న పాత బ్రిడ్జి కూల్చివేత పనులు

## ఫార్మాసిటీని రద్దు చేస్తే
# ఆ భూములను రైతులకే ఇవ్వాలి

4

గ్రామ సభల్లో కాంగ్రెస్ బ్యానర్లు కడితే ఊరుకోం: మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి



## గ్రేటర్ ఆర్టీసీ..
# సంకట స్థితి

- 'ఫ్రీ జర్నీ'తో ఫుల్ రష్.. సరిపోని బస్సులు
- కొత్తవి కొనుగోలుకు నిధులు కరువు
- నడవలేని స్థితిలో పాత బస్సులు
- 340 అద్దె బస్సుల కోసం టెండర్లు.. స్పందన అంతంతే
- తీరనున్న 280 అద్దె బస్సుల గడువు
- ఇప్పట్లో రాని 540 ఈ- బస్సులు
- డిమాండ్లు పరిష్కరించకుంటే 5 నుంచి సమ్మెకే..

అద్దె బస్సుల యజమానుల సంఘం హెచ్చరిక

8





# పలు విమానాలు.. మళ్లింపు

### వెదర్ ఎఫెక్ట్..

సిటీబ్యూరో, డిసెంబర్ 29 (నమస్తే తెలంగాణ): ప్రతికూల వాతావరణం కారణంగా శుక్రవారం శంషాబాద్‌లోని అంతర్జాతీయ విమానాశ్రయంలో ల్యాండ్ కావాల్సిన పలు విమానాలను దారి మళ్లించారు. బ్రిటీష్ ఎయిర్‌వేస్‌కు చెందిన బీఏ277 విమానం లండన్‌లోని హీత్రూ విమానాశ్రయం నుంచి మధ్యాహ్నం 3.26 గంటలకు బయలు దేరి, శుక్రవారం ఉదయం 5.25 నిమిషాలకు శంషాబాద్ విమానాశ్రయంలో దిగాల్సింది. వాతావరణం అనుకూలంగా లేకపోవడంతో చెన్నై అంతర్జాతీయ విమానాశ్రయానికి పంపారు. అలాగే, షార్జా అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి బయలుదేరిన ఎయిర్ అరేబియాకు చెందిన జీ 9467 విమానాన్ని దారి మళ్లించారు. ఇండిగో విమానం 6ఈ 564 ముంబైలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి ఉదయం 5.33 గంటలకు బయలుదేరగా, దాన్ని చెన్నైకి దారి మళ్లించారు. బెంగళూరులోని కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి ఉదయం 5.30 బయలుదేరిన ఇండిగో విమానాన్ని (6ఈ 6923) సైతం చెన్నైకి మళ్లించారు. బ్లూడార్ట్‌కు చెందిన బీజెడ్ 486 ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి తెల్లవారుజామున 4.32 బయలుదేరితే, శంషాబాద్‌లో దిగేందుకు అనుకూలంగా లేకపోవడంతో దాన్ని సైతం చెన్నైకి మళ్లించారు. వీటితో పాటు మొత్తం 23 విమానాల రాకపోకల షెడ్యూలు మారిపోయాయి.

# హైదరాబాద్ టు శబరిమలకు సూపర్ లగ్జరీ

స్వాముల కోసం ప్రత్యేక బస్సు సర్వీసు

2

# బంగారం.. ఎనీ టైం

అమీర్‌పేట, డిసెంబర్ 29: నగరంలో మరో గోల్డ్ ఏటీఎం అందుబాటులోకి వచ్చింది. డెబిట్, క్రెడిట్ కార్డులతో పాటు యూపీఐ విధానంలో కావాల్సిన బంగారం, వెండి నాణేలను డ్రా చేసుకునేలా గోల్డ్ సిక్కా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గోల్డ్ ఏటీఎంను శుక్రవారం అమీర్‌పేట మెట్రోస్టేషన్ ప్రాంగణంలో ప్రారంభించారు. గతేడాది డిసెంబర్‌లో బేగంపేటలో గోల్డ్ ఏటీఎంను ప్రారంభించామని, తాజా ఏటీఎం మరిన్ని సదుపాయాలతో కూడిన వర్షన్-2 అని గోల్డ్ సిక్కా చైర్మన్ అంబిక బర్మన్, సీఈవో సయ్యద్ తారుచ్ తెలిపారు. గతంలో డెబిట్, క్రెడిట్ కార్డుల ద్వారా ఏటీఎం నుంచి నాణేలను డ్రా చేసుకునే అవకాశం ఉండేదని, ఈ వర్షన్-2లో యూపీఐ విధానంలో క్యూర్ కోడ్ స్కాన్ ద్వారా కూడా నగదు చెల్లించి బంగారు, వెండి నాణేలను పొందవచ్చన్నారు. 99.99% నాణ్యత గ్యారెంటీ తెలిపే పత్రాలతో సహా 0.5, 1, 2, 5, 10, 20 గ్రాముల బంగారం, వెండి 10, 20, 50, 100 గ్రాముల నాణేలను డ్రా చేసుకునే వీలుందని, అంతర్జాతీయ మార్కెట్‌కు అనుగుణంగా వీటి ధరలు ఉంటాయన్నారు. దేశ, విదేశాల్లో 2 నుంచి 3 వేల గోల్డ్ ఏటీఎంలు ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు తెలిపారు.

